జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
మంగళవారం | 7 | జనవరి | 2025 ◆ పేజీలు : 5



## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

### కన్నెపల్లి ఎస్సై గంగారాం

బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా; బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నిందితుడు కృష్ణ మనోహర్ అసత్యఆరోపణలను చేస్తూ తనను బదనాం చేయాలని చూస్తున్నాడు కన్నపల్లి ఎస్సై గంగారం తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెలలో అక్రమంగా పిడిఎస్ బియ్యం ఆటోని సీజ్ చేశామన్నారు, తన ఆటోని ఇవ్వాలని రోజు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇబ్బందులు గురి చేస్తున్నాడు అన్నారు , అధికారుల నుంచి అనుమతి పత్రం తీసుకురావాలని సూచించామని ఎస్ఐ వివరించారు.







జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క

పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలు

# అందరి సహకారంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి

2 లో..

రసాభాసగా మారిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమావేశం

హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ దీపా మున్షి

స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలని పిలుపు






2 లో...

# ఎవరికి వారే యమునా తీరే..

# అందరి సహకారంతో ఆదిలా బాద్ జిల్లా అభివృద్ధి

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి )**

అందరి సహకారంతో ఆదిలాబాద్ జిల్లాను అన్నిరంగాలలో అభివృద్ధి పరుస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రోడ్లు భవనాలు గ్రామీణ నీటిపారుదల మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితిరాజ్, గ్రా మీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూ య సీతక్క సోమవారం ఆది లాబాద్ జిల్లాలో పర్యటించి ప లు అభివృద్ధి పనులకు శంఖు స్థాపన, ప్రారం భోత్సవాలను ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్, ఎమ్మెల్సీ దం డే విఠల్, ఎంఎల్ ఏ పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్ట ర్ అభిగ్యాన్ తదితరులతో కలి సి ప్రారంభించారు. సోమవారం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్ లో ఏర్పాటు చేసిన ఇంది రా మహిళా శక్తి క్యాంటీన్ ను, దస్నాపూర్ సమీపంలోని చిలుకూరి లక్ష్మీ నగర్ లో బిసి స్టడీ సర్కిల్ కొరకు టియుఎఫ్ ఐ డిసి పనులు, పీహెచ్ సి భవన నిర్మాణానికి శంఖుస్థాపన, మా వల ఎంపిడిఓ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన, మావల మండలం దుబ్బగుడ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని ర్మాణ పనులకు మంత్రి సీతక్క శంఖు స్థాపన చేశారు. సోమ వారం పట్టణంలోని రిమ్స్ హా స్పిటల్ లోని ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ ను, కైలాస్ నగర్ ఎంఎల్ ఏ క్యాంప్ కార్యాలయం ఎదు రుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించి, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను బాధితుల కు మంత్రి సీతక్క అందజేశా రు. అనంతరం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భా గంగా బైక్ ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించి, హెల్మెట్ లను వ హన దారులకు మంత్రి సీతక్క అందజేశారు. అనంతరం మ హిళా వికాస జిల్లా సమైఖ్య నూతన భవనాన్ని ప్రారంభించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మొదటగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి, దస్నాపూర్ ప్రాంతంలో 10.53 కోట్ల రూపాయలతో చేపట్టే బీ టి రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మా ణం పనులకు, మావల మండ ల కేంద్రంలో ఎంపీడీవో కార్యా లయం లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులకు శంఖు స్థాపన చేసి ప్రతి మండలంలో ఒక మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అంచ నా వ్యయం ఒక కోటి రూపా యలతో చేపట్టే పనులకు, ఆ మె భూమి పూజ చేసి పనులు ప్రారంభించి రిమ్స్ దవాఖానా లో మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆతర్వాత మున్సిపల్ పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించబడి న 10 కోట్ల నిధులతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆ యొక్క శంకు స్థాపనలు చేసుకుని రాబోయే అనతి కాలంలోనే తొందరగా నిర్మాణాలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా మోడల్ ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన చే యడం జరిగిందని, ప్రజలంద రూ కూడా ఒకే మోడల్ ఇల్లు కట్టుకుంటే ఖర్చు గాని ఇతర ఇబ్బందులు లేకుండా ఉం టుందన్న ఉద్దేశంతో జిల్లాలో మోడల్ ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుందని, ఇంకా ఏవైతే పెండింగ్ ఉన్నాయో వాటన్నిటిని కూడా స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు సహాయ స హకారాలు సూచనలతో అవ న్నీ కూడా సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి తో చర్చిం చి జిల్లాలో సాధించుకోవాల్సిన వన్నీ సాధించుకొని రాబోయే కాలంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి పదంలో మరింత ముం దుకెళ్లి విధంగా కృషి చేస్తామని తెలుపుతూ అందరికీ ముందు గా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి దుబ్బ గూడ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించా రు. సిఈఐఆర్ ద్వారా బాధి తులు పోగొట్టుకున్న 20 మొబైల్ ఫోన్ లను మంత్రి బాధితు లకు తిరిగి అంద జేశారు. అదే విధంగా జిల్లాలో నూతనంగా అత్యధిక సదుపాయాలతో ఏ ర్పాటు చేయబడిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారం భిం చి సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీ లిం చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కే టాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, రా బోయే రోజుల్లో పేద ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఇంది రా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన రుచికరమైన భోజ నాలను అందుబాటులో ఉం చాలని ఎలాంటి అవకతవక లకు పాల్పడవద్దని సూచించా రు. అనంతరం టీటీడీ సీ లో ఏర్పాటు చేసిన మహిళ సమై ఖ్య సమావేశంలో మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరు లుగా తీర్చిదిద్దేందుకే ప్రభు త్వం ఇందిరా మహిళా శక్తి కా ర్యక్రమం చేపట్టిందని అందుకు మహిళా సమైఖ్య సభ్యులు మంచిగా పని చేసి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా బాధ్యతగా పని చేయాలని, వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకొని జిల్లాను ముందు వరసలో ఉం చాలని ఆన్నారు. ఈ సందర్భంగా 1550 మంది మహిళా సమై ఖ్య సభ్యులకు 102 కోట్ల రూపాయల చెక్కును అందజే శారు. ఈ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని, మ హిళలు అన్నిరంగాల్లో రాణిం చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపా రు. ఆకాశమే హద్దుగా అవకా శాలను సద్విని యోగం చేసు కొని అంతరిక్షంలోకి వెళ్ళిన మ హిళలు కూడా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలను ఎం దుకు కోటీశ్వరులగా చేయకూ డదు అన్న మంచి ఆలోచన ముఖ్యమంత్రి కి రావడం ఆల క్ష్యంతో ఎన్నో పథకాలను అ మలు చేయడం జరుగుతుం దని, ఇందిరా మహిళా శక్తిపథ కంలో 12 రకాల ఉపాధి అవ కాశాలు ఉన్నాయని మహిళ లు ఈ అవకాశాలు సద్విని యోగం చేసుకొనీ అభివృద్ధి ప థంలో ముందుకు సాగాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో అధి కారులు, ప్రజాప్రతినిధులు, త దితరులు పాల్గొన్నారు.








# ఎవరికి వారే యమునా తీరే

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి )**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని ఓ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అదిలా బాద్ పార్లమెంట్ స్థాయి సమా వేశం రసాభాసగా సాగింది. ఎ వరికి వారే యమునా తీరే అ న్న చందంలా సాగింది. కార్యక ర్తల్లో నాయకుల్లో పూర్తిగా సమ న్వయం లోపించినట్లు స్పష్టం గా కనిపించింది. జిల్లా సారధి లేకపోవడం వల్ల నాయకులు ఇష్టారీతిన వ్యవహారించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మ హేష్ కుమార్ గౌడ్, ఏఐ సీసీ ప్రధాన కార్యదర్శి, తెలం గాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపా మున్షి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరు అ యిన కార్యకర్తలకు, నాయకు లకు సరిఅయిన వసతులు లేక పోవడం వల్ల తీవ్ర అసహనానికి గురయ్యారు. కొందరు నాయకులు కార్యకర్తలు సరైన సౌకర్యాలు లేక వెనుదిరిగి వె ళ్ళిపోయారు. స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న తరు ణంలో కార్యకర్తలను నాయ కులను అప్రమత్తం చేయడం కోసం ఈ సమావేశం నిర్వహిం చారు. అయినప్పటికీ ఈ స మావేశం జిల్లా కార్యకర్తల్లో, నా యకుల్లో అంతగా ఉత్సాహా న్నినింపలేకపోయింది. వచ్చిన నాయకులకు సన్మానం, సత్కా రం చేయడం కోసం నాయకు లు పోటీపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి న సంవత్సరంలోపే కాంగ్రెస్ ప్ర భుత్వం అనేక ప్రజాకర్షక పథ కాలు అమలు చేస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరిచే దిశగా ముందుకు వెళుతుంద ని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉ న్నప్పటికీ అధిగమిస్తూ



అభివృ ద్ధి, సంక్షేమ పథకాలను కొనసా గిస్తూనే ఉన్నామని, ప్రతిపక్షా ల ఆరోపణలను తిప్పికొడు తూ కార్యకర్తలు, నాయకులు ముందుకు వెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహిం చాలని, ప్రజలను చైతన్యవం తం చేయాలని గత ప్రభుత్వా ల వైఫల్యాలను ఎండగట్టాలని ఈ సమావేశానికి హాజరైన పీసీ సీ చీఫ్ మ హేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, తె లంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా మున్షీ లు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పేర్కొన్నారు. గత అ సెంబ్లీ, పార్లమెంట్ ఎన్ని కల్లో అదిలాబాద్ జిల్లాలో చవి చేసిన ఓటమిని నెమరు వేసు కున్నారు. ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలో ఆశించిన స్థాయిలో తమకు ఎమ్మెల్యే స్థానాలు రా లేవని అయినప్పటికీ తూర్పు జిల్లాలోని పార్టీ బలంగా ఉంద ని, పశ్చిమ జిల్లాలో మాత్రం పూర్తిగా బలహీనంగా ఉందని, పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించా లని పిలుపునిచ్చారు. సీనియ ర్ నాయకులను, కార్యకర్తలను పార్టీ ఎప్పుడూ కూడా విస్మరిం చదని, పార్టీలో చురుకుగా కష్ట పడి పని చేసిన వారందరినీ గు ర్తించి వారికి తగిన న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరిం చాల్సిన తీరును నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయా లను వెలిబుచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ వారి కి అవకాశాలు కల్పించాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలలో సభ్యులందరినీ కాంగ్రెస్ పార్టీ నాయకులని నియమించాలని ఇతరులకు ఏ మాత్రం అవకా శం కల్పించ వద్దని సూచిం చా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లాకు మరికొన్ని రాష్ట్ర జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నాయకులు కోరా రు. రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని మరికొందరు జిల్లాలో మిగిలిపోయి ఉన్నారని, ఆ కొం దరే రైతులందరినీ రెచ్చగొట్టే స్థి తికి, ఇతరులను ప్రభావితం చే సే దిశగా పరిణామాలు తీసు కొస్తున్నారని, వారందరికీ కూ డా రైతు రుణమాఫీ వర్తింప జే సేలా నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని కోరా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రా జెక్టుల పనులన్నీ త్వరిత గతి న పూర్తి చేసి రైతులకు మూడు పంటలకు సాగునీరు అందించే విధంగా చర్యలు వేగవంతం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో జిల్లాస్థాయి నాయకు ల అభిప్రాయాలను కూడా స్వీ కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లు ఆత్రం స క్కు, విట్టల్ రెడ్డి, రేఖానాయ క్, రాథోడ్ బాపూరావు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ మంత్రులు అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, వేణుగోపాల చారి, జిల్లా నాయకులు సత్తు మల్లేష్, శ్రీహరి రావు, కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, నరేష్ జా దవ్, చంటి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, భరత్ వాగ్మారే, విశ్వేశ్వర రావు, గోకగణేష్ రెడ్డి, మల్లెపూ ల నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆడేశీల, శం షొద్దీన్, జిల్లాలోని వివిధ మం డలాల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షులు, యువజన నా యకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# క్షణాల్లో వాలుతాం.... క్షణికావేశాలు ఆపుతాం







## నిర్మల్ పోలీస్.... మీ పోలీస్.

**నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజాజ్యోతి )**

100 కాల్ తో వెంటనే నిండు ప్రాణాన్ని కాపాడిన ఖానాపూర్ పోలీసులు. కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య ప్రయత్నం కి పాల్పడిన వ్యక్తిని 100 డైల్ కాల్ ద్వారా ఖానాపూర్ బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బంది m సుధీర్ కుమార్ మరియు బీ. సంతోష్ నాయక్ లు కలిసి ఎల్లాపూర్ గ్రామానికి వెళ్లి బక్కన్న కుటుంబం సభ్యులతో విచారించి ఆత్మహత్య ప్రయత్నమును ఆపడం జరిగింది. నిన్న రాత్రి 8:45 గంటల సమయంలో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బక్కన్న అనే వ్యక్తి కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఇంట్లో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తను చనిపోతున్నాను అని తెలియజేసాడు. దాంతో కుటుంబ సభ్యులు వెంటనే 100 డైల్ చేయడం ద్వారా అక్కడ ఉన్న బ్లు కోర్ట్ పోలీస్ సిబ్బంది వెంటనే బక్కన్న కుటుంబంతో మాట్లాడి జరిగిన సంఘటన గురించి తెలుసుకుని అతని ఫోన్ లొకేషన్ ద్వారా అతను ఖానాపూర్ నుండి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెంబి మండలంలోని యాపాల్ గూడా గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో చూపించగా అక్కడే సమీపంలో ఉన్న పెంబి పోలీస్ స్టేషన్ బ్లు కోర్ట్ సిబ్బంది అయినా కే. రాజు మరియు హోమ్ గార్డ్ జి. రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా అతని సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా దాదాపు 3 గంటల పాటు శ్రమించి వెతికి చివరకు రాత్రి 11:30 నిముషాలకు బక్కన్న కనిపించగా వెంటనే అతనిని అదుపులోకి తీసుకోని ఆత్మహత్య ప్రయత్నం ఆపి, అతనికి ధైర్యపరచి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్కి తీసుకవచ్చి అతనికి అతని కుటుంబం కి అప్పగించి వారి కుంటుంబం సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి బక్కన్న ను అతని కుటుంబానికి అప్పగించడం జరిగింది. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఖానాపూర్ మరియు పెంబి పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు.

## సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీసులకు సంప్రదించండి.

**నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల.**



**నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజాజ్యోతి )**

సోమవారం నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యస్థితి, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి. తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గానికి సన్మానం



**నార్నూర్ జనవరి 06(ప్రజా జ్యోతి )**

ఇంద్రవెల్లి మార్కెట్ యార్డుకు నూతనంగా ఎన్నికైన కమిటీ ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమమం కోసం కృషి చేయాలనీ కోరారు. కార్యక్రమంలో KB ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు విశ్వప్రసాద్ , మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఇంద్రవెల్లి pacs చైర్మన్ మారుతి డోంగ్రే, మాజీ జెడ్పిటిసి బిర్జులాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు, ఏఎంసి డైరెక్టర్ జాదవ్ కైలాస్, pacs డైరెక్టర్ దుర్గే కాంతారావు, మసూద్ ఖాన్, మాజీ సర్పంచ్ చౌహాన్ దిగంబర్, కరీం ఖాన్, యూసుఫ్ ఖాన్, గోవింద్, జాకురూల్లా ఖాన్, ఆసిఫాబాద్ సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజవర్గం ఉపాధ్యక్షుడు నసీర్ ఖాన్ మొహమ్మద్, అనిల్, యువ నాయకుడు కోర్రల మహేందర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు విలాస్,అశోక్, నజీర్, రియాజుద్దీన్, ch.రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ కి శుభాకాంక్షలు: దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్

**నార్నూర్ జనవరి 06(ప్రజా జ్యోతి )**



ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ కి శుభాకాంక్షలు తెలిపిన దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ ఉట్నూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యువరాజ్ మర్మాట్ IAS మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజా జ్యోతి )**



ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ కవితను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్మల్ రూలర్ మండలం కొండాపూర్ గ్రామం జాతీయ రహదారి 44 వద్ద సోమవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాం, శాలువాతో సత్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆమె పేర్కొన్నారు. ఇందులో నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్ కిషన్ రెడ్డి, నాయకులు రిజ్వాన్ ఖాన్, లక్ష్మణ చారి, చంద్రశేఖర్, నయీమ్, మసూద్, ఫహీం, సుశీల్, అజిజ్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ ఉపాధి నియామకాలు వేగవంతంగా చేయాలి



**నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజా జ్యోతి ):**

నిర్మల్ జిల్లా మెడికల్ కాలేజ్ లో ఉన్న ఔట్సోర్సింగ్ పోస్టుల నియమకాలు వేగవంతంగా జరిగేలా చూడాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నిరుద్యోగులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, పోతన్న, శివ కుమార్ లు ఉన్నారు.

## రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతు భరోసా సాయం కింద ఎకరాకు, రూ. 15000 ఇస్తానని హామీ ఇచ్చి,**

**అధికారంలోకి వచ్చాక ఎకరంకు, రూ, 12000 మాత్రమే ఇస్తామంటూ**

**మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 6 జనవరి**

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు బజార్హత్నూర్ మండల కేంద్రం లో రైతు బందు ఎకరాకు 15 వేలు అని చెప్పి 12 వేలు ఇస్తాను అని చెప్పడం సిగ్గుచేటు అని ఇంకా పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కానందున రైతుల పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడతామని బి ఆర్ ఎస్ నాయకులు మీడియా సమావేశం లో నిరసిస్తూ రైతులకు సంఘీభావం తెలిపారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని ఇచ్చిన హామీలను వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బజారహత్నూర్ మండల అధ్యక్షులు కానిందే రాజారామ్ మరియు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిలుకూరి భూమయ్య ,అరుణ్ ,ప్రకాష్ ,జనార్దన్ మండల రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలజీ బాబా సంస్థాన్ వార్షికోత్సవం



**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతి పరిధిలోని ఇన్కర్ పల్లి గ్రామంలో గల పూలజీబాబా సంస్థాన్ ఆలయ వార్షికోత్సవన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాన్ అధ్యక్షులు ఆడేం నాగో రావ్ మాట్లాడుతూ ప్రజలందరూ పూలజీ బాబా చూపిన సన్మార్గంలో నడవాలని వారు చూపిన ధ్యానన్ని బావి తరాలకు అందించాలని పేర్కొన్నారు. అలాగే చెడు వ్యసానాలకు మత్తు పనియాలకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ధ్యాన మార్గంలో నడవాలని భక్తులకు సూచించారు. ఈ క్రమంలోని ద్వాజరోహన కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండూబా దేవరావు, గ్రామపటేల్ ఆడేం జూగాదిరావ్, సర్మేడి ఆడేం భీంరావ్, మాడవి లాల్ దేవ్ టీచర్, పంద్రం శంకర్ ఆడేం పొల్లు అర్క లక్ష్మాన్ శంభు శేఖర్ విగ్నేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిమాండ్స్ డే నీ విజయవం తం చేయండి

**షరతులు లేకుండా రుణమాఫీ చేయండి**

**పండించిన పంటకు గిట్టుబాటు దరకై పోరాడుదాం**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి )*



అఖిలభారత ఐక్య రైతు సం ఘం ఆధ్వర్యంలో ఈనెల 9న చేపట్టనున్న డిమాండ్స్ డె లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయ వంతం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నా యకులు కొడక సురేష్ పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల రైతు వ్యతిరేక విధానాలను నిరశి స్తూమద్దతు ధర పై రైతుల హక్కుల సాధనకై (ఏఐయుకెఎస్) అఖిలభారత ఐక్య రైతుసంఘం ఆధ్వర్యంలో భీంపూర్ మండల కేంద్రంలో డిమాండ్స్ డే వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా అఖిలభారత ఐక్య రై తు సంఘం (ఏఐయుకెఎస్) జిల్లానాయకులు సురేష్ మాట్లాడుతూ రైతులను మోసగి స్తూ వస్తున్న నరేంద్ర మోడీ ప్ర భుత్వం వైఖరిని మార్చు కోక పోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. ఎంఎస్ పి నీ చట్టబద్ధత చేయాలని, ఉపా ధి కూలీలకు 2 వందల రోజుల పనిదినాలు కల్పించాలని, 2006 అట వీహక్కుల చట్టాన్ని అమలు చేయాలని కోరారు. చి న్న, సన్న కారు రైతులకు రుణ మాఫీ చేయాలని, సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ డే సందర్భంగా అఖిల భారత ఐక్య రై తు సంఘం ఆధ్వర్యంలో ఈ నె ల9 న కలెక్టరేట్ ల ముట్టడి కా ర్యక్రమాన్ని రైతులు, మేధావు లు, ప్రజలు అందరు విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆ త్రం సోనెరావు, అశోక్, నాగ నాథ్, సోనే రావ్, అనిత, రూ ప, గంగు, ముత్తిరాం తదితరు లు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరిక

**బిఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్**



*బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 6 జనవరి*

బజార్ హత్నూర్ మండలానికి చెందిన సయ్యద్ సల్మాన్ బి ఆర్ ఎస్ పార్టీలో కీలకంగా ఉంటూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ వచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు సక్రమంగా అమలు అవ్వడంతో పార్టీమీద ఉన్న అభిమానంతో నిన్న హైదరాబాద్ లో నిర్మల్ గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్(మైనార్టీ నాయకుడు) సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజార్ హత్నూర్ మండలంలో కొత్తగా యువతరాన్ని కాంగ్రెస్ పార్టీలో ముందుకు తీసుక వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.మరియు నేడు pcc ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి సీతక్క,బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానిందే దినేష్ కుమార్, బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండు రంగ్ మరియు ముఖ్య నాయకులతో కలిసి తమవంతు కృషి చేస్తానని చెప్పారు.

## టీపీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రికు సన్మానం



*నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజా జ్యోతి )*

ఆదిలాబాద్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థాయి మావేశం లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తాజ మాజీ మంత్రి వర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎక్కల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు రంగు నాగరాజ్ గౌడ్, కోడూరి సత్య నారాయణ గౌడ్, బాలసాని నారాయణ గౌడ్, జిల్లా నాయకులు జగదీష్‌గౌడ్, దినేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



*నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజాజ్యోతి )*

నిర్మల్ పట్టణం లోని బుధవార్ పేట్ కాలనీ శివకోటీ మందిరం నుండి గాంధీ చౌక్ వరకు రూ. 8 లక్షల రూ.లతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణం బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసిన టి.ఎన్.జి.ఓ సంఘ సభ్యులు



*నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజాజ్యోతి )*

నిర్మల్ జిల్లా టి.ఎన్.జి.ఓ సంఘ సభ్యులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిను సోమ వారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



*నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజాజ్యోతి )*

ముఖ్యమంత్రి సహాయనీది చెక్కులు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సారంగాపూర్ మండలం అలూర్ గ్రామానికి చెందిన శివరాణికు లక్ష యాభై వేల రూపాయలు, అలాగే లక్ష్మణచందా మండలం చామన్‌పల్లి గ్రామానికి చెందిన అంబాల్ల గంగాధర్ కు రెండు లక్షలు, సొన్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన చిన్నవ్వ భూమారెడ్డి లకు రెండు లక్షల యాభై వేలు సోమవారం అందజేశారు.

## వైభవంగా కొనసాగుతున్న వి శ్వశాంతి మహాయాగం

**పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి )*

ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగ మహోత్సవం అత్యంత వైభవంగా కండ్ల పండువగా కొనసాగుతోంది. అదిలాబాద్ నిర్మల్ ఆసిఫాబాద్ మంచిర్యాల తదితర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి పూజలో పాల్గొంటున్నారు. సోమవారం జరిగిన పూర్ణా హుతి కార్యక్రమంలో శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీ జీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. దేవుని నామస్మ రణతో ఆధ్యాత్మికత మారు మ్రోగింది. అధిక సంఖ్యలో భ క్తులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా పోగొట్టు కు న్న 20 మొబైల్ ఫోన్ లు తిరిగి బాధితులకు అందజేత



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి )*

సి ఈ ఐ ఆర్ ద్వారా బాధితు లు పోగొట్టుకున్నటువంటి 20 మొబైల్ ఫోన్ లను జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా సోమవారం బాధితులకు తిరిగి అందజే శా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ గోడెం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ దండె విటల్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేస్తాం.





**ధూంధాంగా సాగిన నిర్మల్ ఉత్సవాలు.**

**-పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క.**

**మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

*నిర్మల్ అర్బన్ జనవరి 6 ( ప్రజాజ్యోతి )*

నిర్మల్ ఉత్సవాల 2వరోజు సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, నిర్మల్ చరిత్రపై పరిశోధనలు జరిపి భవిష్యత్ తరాలకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మాహిళా, శిశు, సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. వినూత్నంగా జిల్లాలో నిర్మల్ ఉత్సవాల పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ను మంత్రి అభినందించారు. నిర్మల్ జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అని తెలిపారు. నిర్మల్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రయివేట్, మహిళా స్వయం సంఘాలచే ఏర్పాటు చేసిన స్టాళ్లు గొప్పగా ఉన్నాయని అభినందించారు. ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ, నిర్మల్ కు ఘనమైన చరిత్ర ఉందని, బయట ప్రపంచానికి తెలిపేలా ఇలాంటి ఉత్సవాలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లా చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, ఇతర ప్రజాప్రతినిధులకు సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అధికారులతో మంత్రి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీలు అవినాష్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 306 వ సారి అన్నదాన కార్యక్రమం

**పుట్టినరోజు సందర్భంగా అన్నదానం**



*బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి )*

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 306వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 306వ సారి దాత చిన్నారి దుర్గం రితస్వి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు దుర్గం రవళి–ప్రశాంత్ దంపతులు, అక్కయ్య:ప్రవస్వి, నానమ్మ తాతయ్య: దుర్గం సరోజ–కీ.శే.శ్రీనివాస్ గార్లు అమ్మమ్మ తాతయ్య: మందల లక్ష్మి– కీ.శే. సమ్మిరెడ్డి యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు



*కాగజ్ నగర్ టౌన్, జనవరి 6 (ప్రజా జ్యోతి ):*

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ లోని తిలక్ నగర్ లో గల బీసీ సంఘం భవనంలో తెలంగాణ మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి నికోడే అర్జున్ కుమార్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శే0డే నాందేడ్, నాగోష హనుమంతు, మొర్లే నానాజీ, మోర్లే పోచయ్య, ధర్మయ్య పాల్గొన్నారు. అనంతరం వీరంతా కలిసి ఎలక్షన్ కమిటీ సభ్యులు మొర్లే విజయ్ గారికి నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది.

## న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

*జన్నారం జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్)*



ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ ప్రభుత్వాన్ని మంగళవారం కోరారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంచార్జిలచే తాత్కాలిక బోధన, కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అని అన్నారు .

## గణేష్ మండపం స్థలం ఆక్రమణల మాట పూర్తిగా అవాస్తవం

*బెల్లంపల్లి జనవరి 06(ప్రజాజ్యోతి )*



స్థానిక బెల్లంపల్లి బస్తీలో గణేష్ మండపం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేశారన్న చర్చ నిరాధారమని సోమవారం కొందరు వ్యక్తులు గణేష్ మండపాన్ని కబ్జా చేసేందుకు ప్రయ త్నిస్తున్నార ని చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆ బస్తీ మహిళలు తెలిపారు. గణేష్ మండపం స్థలంలో కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఫోటోలు దిగుతున్న విషయం తెలుసుకున్న అక్కడి ప్రజలు కొంత డబ్బు వసూలు చేసి డిసెంబర్ 29 ఆదివారం రోజు ఆ భూమిలో తాత్కాలికంగా ఫైర్ వాల్ నిర్మించారు. ఈ విషయమై కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. ఇలా చేసి జర్నలిస్టులను కూడా తప్పుదోవ పట్టించారని అన్నారు. బస్తీ వాసులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పాల్గొన్నారు.

## జన్నారంలో బీఆర్ఎస్ నాయకుల నిరసన



*జన్నారం జనవరి 6( ప్రజా జ్యోతి న్యూస్ )*

రైతులకు రైతు భరోసా డబ్బులు రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ జన్నారంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజారాంరెడ్డి, జనార్దన్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఖాజా గరీబ్ నావాజ్ ఉర్సు ఉత్సవాలు

**ఖాన్ ఖయే సుఫియా దర్బార్ లో**

**ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ**



*బెల్లంపల్లి, జనవరి 96(ప్రజాజ్యోతి )*

మంచిర్యాల జిల్లా;తాండూర్ మండలం లో రేపేల్ల వాడ పెగడపల్లి రోడ్డు లో ఖాన్ ఖయే సుఫియా దర్బార్ లో ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో అజ్మీర్ ఖాజా గరీబ్ నావాజ్ ఉర్సు ఉత్సవాలు జరిగాయి గంధం కార్యక్రమం మరియు ఫాతియా ఖాని, అన్నదానం కార్యక్రమం జరిపించారు ఈ సందర్భంగా దర్బార్ గురువు మరియు ట్రస్ట్ అధ్యక్షుడు సుఫీ సమీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా వవుండాలని దువా చేసారు మరియు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కూడా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో మురిదులు, కలిఫలు మత గురువులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు